నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 5, డిసెంబర్ 2024 పేజీలు: 04



## ఏటూరునాగారానికి ఆర్టీసీ డిపో

### మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, 04

**మూడు రాష్ట్రాల సెంటర్‌గా ఉన్న** ఏటూరు నాగారంకి ఆర్టీసీ బస్సు డిపో మంజూరు కావటం పట్ల సీతక్క హర్షం. ఏటూరు నాగారం నగరంలో బస్సు డిపో మంజూరు కావడంతో ఏజెన్సీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్న సీతక్క. సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ధన్యవాదాలు తెలిపిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్.

## చింత చెట్టుకు కల్లు

- చూసేందుకు ఎగబడుతున్న జనం
- కొన్ని ఘటనలు చూస్తే నిజంగానే ఆశ్చర్యం కలగకమానదు..
- ఇప్పటి వరకు పలు చెట్ల నుంచి నీరు వచ్చిన దృశ్యాలు చూశాం..
- కొత్తగూడ మండలం కేంద్రంలో చోటు చేసుకున్న విచిత్ర ఘటన



2

## అయ్యప్ప ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..



- ఘనంగా జరిగిన సామూహిక కన్ని స్వాముల పడి పూజ
- ముఖ్య అతిథిగా హాజరై పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) –డిసెంబర్ 04: పట్టణ కేంద్రంలోని మహబూబాబాద్ రోడ్డులో శ్రీహరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయంలో మొదటి సారి అయ్యప్ప మాలధారణ స్వీకరించి న కన్ని స్వాముల పూజ మిగతా 2లో..

## మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధమవ్వాలి



2వ పేజీలో..



## 6 గ్యారంటీలు 66 మోసాలు

2వ పేజీలో..

- అందోల్ అసెంబ్లీ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ గోదావరి అంజిరెడ్డి..

# అయ్యప్ప ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి..


(మొదటిపేజీ తరువాయి..)

మహెూత్సవ కార్యక్రమం బుధవారం 9 గంటలకు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, ఆలయ పూజారి కేరళ తాంత్రిక వర్యులు రంజిత్ పొట్టిల పర్యవేక్షణలో ఘనంగా జరిగినట్లు ఆలయ నిర్వాహక కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ..ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కన్ని స్వాములతో ప్రత్యేక పూజ నిర్వహించడం భక్తి భావాన్ని పెంపొందింపజేయడం అభినందనీయం అన్నారు. అంతేకాకుండా అయ్యప్ప ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని, పట్ట నియోజకవర్గ అభివృద్ధికి కూడా కృషి చేస్తానని, ప్రజలపై అయ్యప్ప దీవెనలు ఎల్లవేళలా ఉండాలని స్వామివారికి వారు ప్రత్యక పూజలు చేశారు ఆలయ నిర్వహణ సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, కేరళ తాంత్రి వర్యులు రంజిత్ పొట్టి లు అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలు, వివిధ పళ్ళు గంధం, విభూతి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు మంత్రోక్తంగా, తాంత్రికవిధానం లో, స్వామి వారి చరిత్ర, పడిపూజ పడిపాట భజన పాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, మాట్లాడుతూ కన్ని స్వామి అంటే స్వామికి ఎంతో ప్రియం అని మాలిగై పురాత్తమ్మ కు మాట ఇచ్చిన ప్రకారం ఎపుడైతే నా దర్శనం కు మొదటి సారి మాల వేసుకున్న కన్ని స్వామి రాడో ఆ యేడు నిన్ను వివాహం చేసుకుంటా అని మాట ఇచ్చాడని ఇందుకు తార్కనం గా ఆ స్వామి శరంకుత్తి లో కన్ని స్వామి కుచ్చిన బాణంలను చూసి వెనుతిరిగి వెళ్లిపోతడని నాటి నుండి నేటి వరకు ప్రతి యేడు లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహం కు పాత్రులు అవుతున్నారని అన్నారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్ని స్వాములు



గురు స్వాములతో పాటు ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, ఆలయనిర్వహణ కమిటీ బాధ్యులు దారం ప్రసాద్ బిజ్జాల వెంకటరమణ వల్లపు మధు రేగురి శ్రీను,ఇమ్మడి రాంబాబు,తల్లాడ హీరాధర్, దొడ్డ రఘు, కందుకూరు హరి ప్రసాద్, అన్నదాత చీదర మహేష్ నీలిమ, దారం లత సీనియర్ స్వాములు,కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, హమ్య నాయక్, విజయ్ పాల్ రెడ్డి, కొనుగంటి కృపాకర్ రాజు, బిజ్జాల అనిల్, చింతల సురేష్ నిమ్మల శేఖర్, బట్టి కమల్ ట్రస్ట్ సభ్యులు, విగ్రహ దాతలు, మెట్టు దాతలు, భక్తులు, సివిల్ స్వాములు, సుమారు వేయి మంది పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు 66 మోసాలు



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-డిసెంబర్ 4:**

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంతరావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఇచ్చిన 6 గ్యారంటీలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని రైతు పండగ పేరు చెప్పుకుని సంబరాలు చేసుకుంటున్నా కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచినందుకా సంబరాలు చేసుకుంటున్నారు అని అన్నారు. రైతులకు ఇస్తానన్నా 15,000 రూపాయలు రైతు బంధు ఏం అయిందని అన్నారు. రైతులకు పంట బొనస్ పేరుతో కనిసం వద్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యలేని అసమర్థ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అందోల్ నియోజకవర్గం పరిస్థితి చూసుకుంటే పేరు గొప్పా ఊరుదిబ్బ అన్నా చందంగా ఇక్కడ నుండి మంత్రిగా ప్రతినిత్యం వహిస్తున్న దామోదర రాజనర్సింహా గారు ఇక్కడ ప్రజలను పట్టించుకే పరిస్థితిలో లేరనే విషయం సుష్పాటంగా కనిపిస్తుంది. ఇక్కడ సింగూర్ ప్రాజెక్ట్ వున్నప్పటికీ ఇక్కడి రైతులకు సాగునీరు అందించలేని ఈ మంత్రి ఇక్కడ రైతులను మోసం చేసిన మొదటి వ్యక్తి అని అన్నారు. సభవేదిక వద్దకు వృద్ధురాలు విచ్చేసి పింక్షన్ 4వేలు ఇస్తాం అని చెప్పి వున్నా రెండు వేల పెంక్షన్ కూడా రెండు నెలలకు ఒకసారి ఇస్తూ ఒక నెల రోజుల పెంక్షన్ వారే తీసుకుంటున్నారు అని వాపోయారు. ఆటో డ్రైవర్ మాకు 12వేలు ఇస్తాం అని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన లేదని ఉచిత బస్సు వల్ల మా ఆటోలకు ఆదరణ లేక ఫైనాన్స్ వాళ్లు మా ఆటోలు తీసుకుని పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# చింత చెట్టుకు కల్లు..

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-డిసెంబర్ 4:**

తాటి, ఈత, వేప చెట్లకు కల్లు రావడం మన అందరికీ తెలిసిన విషయమే.. కానీ వీటన్నింటికి భిన్నంగా ఆ గ్రామంలోని ఓ చింత చెట్టుకు కల్లు పారుతున్నది. ఈ వార్త సంచలనంగా మారింది. విషయం తెలుసుకున్న జనం విచిత్ర ఘటనను చూసేందుకు తరలి వస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కొత్తగూడ మండల కేంద్రంలోని వెలుబెల్లి గ్రామ పంచాయతీ సమీపంలోని పోచమ్మ గుడి దగ్గర ఉన్న చింత చెట్టుకు కల్లు ఏరులై పడుతుండడంతో ఆశ్చర్యంతో తండోపతండాలుగా విచిత్రంగా చూస్తూ ఇది బ్రహ్మం గారి మహిమ అని బ్రహ్మం గారు చెప్పినట్టు జరుగుతుందని చర్చించుకుంటూ చింత కల్లు రుచి చూస్తూ అబ్బా అంటూ లొట్టలు వేస్తున్నారు గ్రామస్తులు.

# మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

**మధిర, నేటి ఫోకస్ న్యూస్, మాగి ముఖేష్:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును అనసరిస్తూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగలను ఉద్యమానికి సిద్ధం చేయటంలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా ఈ నెల 9 న జరుగు మధిర మండలం కేంద్రంగా మండల సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ మధిర లో జరిగిన సమావేశం లో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. ఈ మండల సదస్సుకు మధిర మండల ఉద్యోగస్తులు విద్యార్థులు కార్యకర్తలు మేధావులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మధిర మండల ఇంచార్జ్ ఎం ఎస్ పి జిల్లా నాయకులు కనకపుడి శీను మాదిగ ఎం ఎస్ పి మధిర నియోజకవర్గ నాయకులు షేక్ రంజాన్ ఎం ఎస్ పి మధిర నియోజకవర్గ నాయకులు తెల్లూరి రాజరత్నం మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకుల కుక్కల బాబు మాదిగ మొండి తోక పండు మాదిగ చింతిరాల జోసెఫ్ మాదిగ పాల్గొన్నారు.

### ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఘనంగా

# మల్లు నందిని పుట్టినరోజు వేడుకలు

- భారీ సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
- నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేసి అన్నదానం నిర్వహించిన యరమల పూర్ణచంద్రరెడ్డి
- పలు అనాధ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర సరుకుల పంపిణీ

**మధిర, నేటి ఫోకస్ న్యూస్, మాగి ముఖేష్:**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ఉపముఖ్యమంత్రివర్యులు ,పేదల పాలిటి పెన్నిధి గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పేదల పక్షపాతి శ్రీమతి మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు వేడుకలను ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేకు కత్తిరించి అనంతరం పండ్లు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను కాంగ్రెస్ నాయకులు యరమల రామచంద్రారెడ్డి అందించి దాత్రుత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి మల్లు నందిని అమ్మకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించి నిత్యవసర సరుకులు అందజేసిన యర్రమల పూర్ణచంద్రారెడ్డి కి మరియు కాంగ్రెస్ నాయకులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# గోమాతలకు రెండు క్వింటాల దాన అందించిన చల్వాది వంశీకృష్ణ ఖ్యాతి శ్రీలక్ష్మి

**తొర్రూర్, (నేటి ఫోకస్న్యూస్) -డిసెంబర్ 04:**

పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త శ్రీ సాయి గణేష్ జువెలరీ అధినేత శ్రీ చల్వాది సత్యనారాయణ అనుపమ కుమారుడు, కోడలు అయిన శ్రీ చల్వాది వంశీకృష్ణ, ఖ్యాతి శ్రీలక్ష్మి గారల పెళ్లిరోజును పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని గోశాలలో గల గోవులకు ( గోమాతలకు) రెండు క్వింటాల దాన, (4 బస్తాలు - 4000) రూపాయల విలువగలది. అందించినట్లు గోశాల అధ్యక్షులు దారం కుమార స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశీకృష్ణ దంపతులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఒక సంతోషాలతో మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని గోమాతల ఆశీస్సులు వారి కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకున్నారు. ఇంకా ఎవరైనా ఆసక్తి గల దాతలు తమ పెళ్లిరోజు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా గోమాతలకు గోగ్రాసాన్ని అందించి దాతలుగా తమ ఉదారతను చాటుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

# రైతులలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### బోనస్ డబ్బుల జమ..
### ఉప్పరగూడెం గ్రామంలో రైతుల సంబరాలు

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

పెద్ద వంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 04

మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో పిఏసిఎస్ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి నియోజకవర్గం స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ల



చిత్రపటాలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ముసుకు శోభన్ రైతులతో, కలిసి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శోభన్ స్థానిక రైతులతో సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిని నెరవేర్చుకుంటూ ఉన్నారని అందులో భాగంగానే రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ను ఇస్తున్నందున ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలను చేసుకోవడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని ఆరోపిస్తూ రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సంజీవ చాంద్ పాషా మమత రమ రాజేశ్వరి శ్రావణి ఉమా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కె రన్ ను విజయవంతం చేయండి

### బండి సుధాకర్ గౌడ్, టీపిసిసి,అధికార ప్రతినిధి, ప్రజాపాలన కోఆర్డినేటర్

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 04



రేపు (అనగా) డిసెంబర్ 5, ఉదయం మహబూబాబాద్ పట్టణం లో ముఖ్యమంత్రి క్రీడా కప్ 5కే రన్ ను విజయవంతం చేయాలని, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ఈ 5కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువతి, యువకులు, సామాజిక కార్యకర్తలు ప్రజలు అందరూ ఈ రన్ లో పాల్గొనాలని, ఉదయం 6 గంటలకు కోర్టు సెంటర్ నుండి నర్సంపేట బైపాస్ వరకు ఈ రన్ కొనసాగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారనీ, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం,వాకింగ్, జాగింగ్, పరుగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఆరోగ్య తెలంగాణగా సిద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, క్షేత్రస్థాయిలో గ్రామీణ క్రీడలు సంస్కృతి,సాంప్రదాయాలను వెలికి తీయడం జరుగుతుంది అన్నారు, అందులో భాగంగానే క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, భారత ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు, కావున గౌరవ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రతినిధులు,మహబూబాబాద్ పట్టణ ప్రజలందరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు



# దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దు

### ఎమ్మెల్యే ఆదేశాలను కూడా లెక్క చేయని ట్రాఫిక్ యంత్రాంగం
### ఆలయ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ ఆవేదన

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 04:

ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ పేరుతో దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మక్కల సత్యనారాయణ మాట్లాడుతూ.... బోయిన్ పల్లి కూరగాయల అంబేద్కర్ మార్కెట్ సమీపంలోని, గత 20 సంవత్సరాల క్రితమే కనకదుర్గ అమ్మవారి దేవాలయం ఏర్పడిందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్కుకు ఇబ్బంది కలవకుండా ఉండాలని, రోడ్డు పక్కన ఉన్న వ్యాపార దుకాణాలను తొలగించడం జరిగిందని, స్పెషల్ డ్రైవ్ ను స్వాగతిస్తున్నామని మక్కల సత్యనారాయణ తెలిపారు. కానీ దేవాలయం కు వచ్చే భక్తులకు దేవాలయం పక్కన ఉన్న కాళీ స్థలంలో ద్విచక్ర వాహనాలను నిలపకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్ కావాలని స్పెషల్ డ్రైవ్ పేరుతో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే, ట్రాఫిక్ ఏసిపి గారికి కూడా వివరిస్తే వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. గుడికి వచ్చే భక్తులకు, ప్రతి అమావాస్యకు అన్నదనం చేయుటకు ఇబ్బంది కలిగించవద్దని ఆయన అధికారులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపిల్లలకు వరం

### ప్రతీ ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సాయం'

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన యువ ఎమ్మెల్యే"

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

బుధవారం రోజు తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం



కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చలిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డితో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, జగన్నాధపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు....

### కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు ఆమోదించిన స్థల పరిశీలన

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) డిసెంబర్ :4

సదాశివపేట్ పట్టణం లో బుధవారం నాడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు ఆమోదించిన స్థల పరిశీలనకు స్థానిక మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కమిషనర్ ఉమా చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్,పద్మశాలి కులవ దైవ సభ్యులు సిల్వర్ రవి, మధునాల నర్సింలు, గుజ్జరి




ఆంజనేయులు, రుమాండ్ల రాజు,పని కృష్ణ,సత్యనారాయణ గౌడ్, కృష్ణ అందరూ కలిసి బస్టాండ్ ముందు తెలంగాణ స్థూపం ప్రక్కన ఏర్పాటు చేయుటకు ఆమోదించిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

# మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఇందిరా మహిళా శక్తి కింద 2.36 లక్షల చెక్కులు పంపిణీ.
### కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 04:



తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమని నిర్వహించి, మహిళలకు స్వయం సహాయక సంఘాలకు, ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇస్తుందని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. కంటోన్మెంట్ మారేడుపల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా, 240 మంది మహిళలకు 2 కోట్ల 36 లక్షల విలువైన చెక్కులను, కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈవో విజయ్ పల్లవి, మెప్మా అధికారి ప్రకాష్, బ్యాంక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళల సాధికారత కోసం అత్యంత ప్రధాన ఇస్తుందని అన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనేదే తమ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాసన్ రాజు, ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, బద్రి యాదవ్, సంకి రవీందర్, సంతోష్ యాదవ్, నాగినేని సరిత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) డిసెంబర్ 4

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట లోని వింటేజ్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో బుధవారం మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది..... అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము , శిక్షణ మహిళా ఎస్సై శ్రీమతి విజయ మాట్లాడుతూ. నేటి ప్రస్తుతం కాలంలో . సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మీ బంధువులు, మీ కుటుంబ సభ్యులు, మీకు తెలిసిన వారు సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. అపరిచిత వ్యక్తులకు మీ తల్లిదండ్రులు, మీ అన్నదమ్ములు, ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంప వద్దని మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు వేయవద్దు



అని సూచించినారు. అపరిచిత వ్యక్తులు వచ్చి మాకు సంబంధించిన వారి యొక్క ఫోన్ స్విచ్ ఆఫ్ అయినదని ఫోన్ మాట్లాడుకుంటానని చెప్పి అది నమ్మి ఒకవేళ మీరు ఫోన్ ఇస్తే ఆ ఫోన్ ను మాట్లాడినట్లుగా నటించి ఫోను లాక్కెళ్ళి పోతారు. అందువల్ల ఎవరైనా అపరిచిత వ్యక్తులు వచ్చి సెల్ ఫోన్ ఇవ్వమంటే ఇవ్వవద్దు అని సూచించినారు. ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్స్ , మల్లేశం పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 04

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖలో కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐఎన్ టియుసి 327 తరపున నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వక కలిసి విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. విద్యుత్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి 327 అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.భోజాలు,ధరావత్ సికిందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగరాజు, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ పి. సైదులు,అడిషనల్ సెక్రటరీ ఎస్కే జహంగీర్, మచ్చ సతీష్,జె.శ్రీకాంత్ రెడ్డి, ముని ప్రసాద్, ఆఫీస్ సెక్రటరీ పి.సునీల్ కుమార్, జిల్లా నాయకులు గోవింద్, నరసయ్య, పసుపులేటి మధు, యాకుబ్ రెడ్డి, ఎల్ల స్వామి, డివిజన్ సభ్యులు వీరన్న, బిచ్చు,హరిప్రసాద్, శోభన్, శంకర్, కాజా, పాషా, ఉపేందర్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ గడి మైసమ్మ, ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, రోడ్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్, బానుక మల్లన్న

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్04:

కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ గడి మైసమ్మ, ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, తీర్థ ప్రసాద, అన్నప్రసాదా వితరణ పండిత ఆశీర్వచనం తదితర కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డుమాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, భానుక నర్మద మల్లికార్జున్, సామల రాఘవరెడ్డి హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో విశేషా పూజలు జరిగాయాని శ్రీ గణేష్, జంపన ప్రతాప్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు టి.ఎన్ శ్రీనివాస్, ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, ముకేశ్ యాదవ్, జయ్ కుమార్, అశోక్ ముదిరాజ్, రాజేష్, క్రాంతి, సోషల్ వర్కర్ రామారావు, పరమేష్, లక్ష్మణ్ గౌడ్, విజయ్ కుమార్, సాయి ముదిరాజ్, సిహెచ్ వెంకటేష్ యాదవ్, స్థానిక మహిళా భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

### ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

### గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చిన సిపిఎం నాయకులు..

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 04



పాలకుర్తి నియోజకవర్గంలో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను అరికట్టాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తామని చెప్పినా హామీ ఏమైందిని? పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని,బెల్ట్ షాపుల వల్ల యువకులు,కార్మికులు, కష్టజీవులు,రైతులు,గ్రామీణ పట్టణ మద్దతు వారు మద్యం అందుబాటులో ఉండటం వల్ల మద్యానికి బానిసై విచక్షణ కోల్పోయి కుటుంబాల కలహాలకు దారి తీస్తున్నాయని,అంతేకాకుండా చిన్న చిన్న విషయాలకు గొడవలు పడుతున్నారని,బెల్ట్ షాపులను నిరోధించాల్సిన ప్రోహి బిషన్ అండ్ ఎక్సైంజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి బెల్ట్ షాపులను పట్టించుకోవడం లేదని,మద్యం విక్రయాల్లో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లుగా ప్రభుత్వ నివేదికలు పత్రికల ద్వారా తెలుస్తున్నాయని,నిబంధనలు పాటించని మద్యం దుకాణాలను తక్షణమే సీజ్ చేయాలని,అలాగే రెవెన్యూ పోలీస్ ఎక్సైంజ్ డిపార్ట్మెంట్ లను సమన్వయం చేస్తూ ఫాస్ట్ పోర్సు బృందాన్ని ఏర్పాటు చేసి విస్తృతమైన తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను అరికట్టాలని,లేని పక్షంలో ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా నిమ్మతోట జనప్రియ కుమార్ గెలుపు

### -వైస్ ప్రెసిడెంట్ గా పిల్లి రాహుల్ ఎన్నిక

### -జనప్రియ కుమార్ మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు

నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:



మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన జనప్రియ కుమార్ కు పీసీసీ సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సూధీర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, పలువురు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మల్లు నందినమ్మ జన్మదిన వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ బోనకల్లు మాగి ముఖేష్:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను చిన్న బీరవల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నందిని విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్



గ్రామ నాయకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్సకట్ల సంజీవరావు మాట్లాడుతూ నందిని విక్రమార్క అమ్మ ఫౌండేషన్ స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, యువతను విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలుసార్లు క్రీడా పోటీలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గత్తం బాలరాజు, గౌరవ అధ్యక్షులు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, కమిటీ సభ్యులు సోమ శాంతయ్య, దిరుపురపు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు గత్తం పున్నారావు మదుపల్లి కృపానందం, మాగి శాంతయ్య, దిరిపురపు కోటేశ్వరావు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కరిబండి రమాదేవి, గ్రామ ప్రజలు,అభిమానులు పాల్గొన్నారు.